


కె.కె. మోహన్

# ఇదే నేరం

ఆమె జనతా బజార్లో షాపింగ్ చేసుకొని బయటికి వస్తోంది. స్లీవ్‌లెస్ చోళీ, బొడ్డు కింద చీర, భుజాలు తాకటానికి బిడియపడు ఉన్న వుంగరాల జుట్టు, అయిదడుగుల విగ్రహాన్ని అయిదూ నాలుక్కి పెంచిన ఎత్తైన చెప్పులు- సమాజంలో తనకున్న ఔన్నత్యం,దర్పం ఒలకబోస్తూ నడుస్తోంది. ఆమె సమాజంలో అత్యున్నత శిఖరం మీద కూర్చున్న తరగతి మనిషని చూసిన వాళ్లకి ఇట్టే తెలిసిపోతుంది. ఆమె వెనకాల, ఆమెనూ, ఆమె తరగతి మనుషుల్ని శిఖాగ్రం మీద కూర్చోబెట్టిన అట్టడుగు తరగతికి చెందిన ఓ అబ్బాయి మోయలేని భారంతో ఆమె షాపింగ్ సామగ్రిని మోసుకొస్తున్నాడు.

మెట్టుదిగి పార్కు చేసిన కారు వైపు నడిచింది.

"అరే! వేరీజ్ మై కార్?" అరిచినంత పనిచేసింది. తర్వాత నొసలు బాదుకొని-

"ఓమై గాడ్! మై చైల్డిజాల్సో ఇన్సైడ్" ఏడ్చినంత పనిచేసింది.

అప్పటికే జనం చుట్టూమూగారు. తలో ప్రశ్న వేశారు.

"తాళం వెయ్య లేదా?"

"లేదు మా బాబుని లోపల కూర్చో బెట్టి డోర్ లాక్ చేసి వెళ్ళాను."

పక్కన పాన్‌షాపు కుర్రాడు చెప్పాడు-

---

అలవాటు ప్రకారం బూటుతో తన్నటానికి కాలు అంగుళం ఎత్తు లేచింది. చాల నిబ్బరంగా నిగ్రహించుకున్నాడు. వృత్తి ధర్మంలోని అలవాట్లన్నీ ఒక్కొక్కటే ప్రలోభ పూరితంగా ఆలోచన్ల రూపంలో తోసుకు రాసాగాయి.

---

"గంట క్రితం ఎవరో కారు తీసి కెళ్ళటం చూసేను."

"అరె! చెప్ప కూడదటయ్యా!" అన్నాడో పెద్దమనిషి.

"నాకేం తెల్సు? డ్రైవర్ లావుంటే..."

"బాబు......నాబాబు... ఏమయ్యాడు? నువ్వుచుసావా? అందులోనే ఉన్నాడా?" అడుగుతోంది కంగారుగా.

"లేదమ్మ......బాబుని షాపు గుమ్మం దగ్గిర వదిలివెయ్యటం చూసాను"

"మరేడీ! నాబాబేడీ!!" తిరిగి షాపులోకి పరుగెత్తింది.

షాపు అంతా గాలించారు ఎక్కడా కనిపించ లేదు. షాపునుంచి పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. అక్కడ నుంచి ప్రతి స్టేషన్‌కూ మెసేజ్ వెళ్ళింది.

కారు కోసం గాలింపు మొదలైంది

"నాకు కారు ముఖ్యం కాదు. బాబు... నాబాబు కావాలి" అంటోంది ఆమె.

మళ్లీ ఫోన్.

అయిదు నిమిషాల తర్వాత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వచ్చింది.

"ఎవరో బాబు ఇక్కడున్నాడు. రోడ్‌కి అడ్డంగా నడిచి పోతుంటే ట్రాఫిక్ పోలీస్ పట్టుకొచ్చాడు."

"ఎలా వుంటాడు?"

"ఎర్రగా బొద్దుగా"...

"వులన్ స్వెట్టరుందా?"

"ఆ......రెడ్ కలర్......"

"అయితే మా బాబే, వుంచండి వస్తున్నాం"

* * *

అది జరిగిన నాలుగు గంటల తర్వాత -

ఉస్మానియా హాస్పిటల్ కాజువాల్టీ దగ్గిర ఆగింది ఓ కారు. చాదర్ ఘాట్ దగ్గిరే నెంబరు గుర్తుపట్టారు పోలీసులు. పోలీస్ వాన్ వెంబడించింది.

ఆ కారు లోంచి ఓ మనిషిని నలుగురు దించి కేజువాల్టీ డిపార్టుమెంటు వైపు మోసుకెళుతున్నారు. అందరి మొగాల్లోనూ భయమూ ఆందోళనా స్పష్టంగా కన్పిస్తున్నాయి. వెనకాల ఓ ముసలమ్మ ఏడుస్తూ వెళుతోంది.

"ఏమైంది"

"చీర తగలడి పెయ్యంత కాలిపోంది దొరా"


ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోండి!

సహాయానికి నమూనా

ఎంట్రీ ఫీజు లేదు

మొత్తం 42

| | | | |
|---|---|---|---|
| 3 | 18 | 15 | 6 |
| 13 | 8 | 9 | 12 |
| 10 | 11 | 14 | 7 |
| 16 | 5 | 4 | 17 |

బహుమతులు: గడియారాలు, కెమెరాలు, టెప్ రికార్డర్, రికార్డు ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. కన్సోలేషన్ ప్రైజ్: అమెరికన్ డిజైన్ చీరలు అమ్మకం ధరకు ఇది కేవలం ప్రచారం కొరకే.

ప్రమోటర్ల నిర్ణయమే ఖాయమైనది. మొట్ట మొదట చేరిన ఎంట్రీకి రూ. 101 నగదు కానుక.

మీరేం చేయాలి? నమూనాలో చూపబడినట్టు తెల్ల కాగితంమీద 16 ఖాళీగళ్ళు గీయండి. 5 (ఐదు) నుంచి 20 (ఇరవై) వరకుగల అంకెలనే వాడుతూ ఎటు నుంచి కూడినా మొత్తం 50 వచ్చేట్టు గళ్ళను నింపండి. ఒక అంకెను ఒకసారే వాడాలి. ఫలితాలు తెలియజేయబడిన తరువాత, పోస్టేజి, ప్యాకింగు ఛార్జీలు పంపవలసిందిగా విజేతలకు తెలియజేస్తాం. ఎంట్రీలు ఇంగ్లీషు లేక హిందీలో పంపండి. అన్ని వ్యవహారాలు ఢిల్లీ కోర్టు పరిధిలోనే. చివరి ముగింపు తేది: 10-2-77

**NEENA SALES INDIA (WPH)**

**2827, Kinari Bazar, DELHI - 110006.**

"ఎవరి తాలూకు?"

"నా కోడలే దొరా అడుగో...... అది పెళ్ళాం"

యూనిఫారంలో ఒక వ్యక్తి కనిపించాడు ఆతని ముఖం నిండా శోకం గూడు కట్టు కొని వుంది.

లోపలి కెళ్ళారు.

డాక్టర్ మెడికల్ జూరిస్ ప్రూడెన్స్‌లో మునిగిపోయి వున్నాడు.

"క్షమించాలి డాక్టర్"

"ఏమిటి ఏం కావాలి?"

"హీయీజ్ అండర్ అరెస్ట్"

అతని చెయి పట్టుకున్నాడు ఇనస్పెక్టర్

"ఎందుకు ?"

"రాబరీ...కారు దొంగిలించినందుకు"

"లేదు నేనుదొంగతనం చెయ్యలేదు... నేను దొంగని కాదు"

అతని కళ్లంట నీళ్ళు ధారలు కట్టేయి.

"పదబైటికి..."

"బాబూ! నేను దొంగను కాదు. తప్పని సరై కారు తీసికెళ్ళేను బాబు! దానికి ప్రమాదం జరిగింది. ఈ రాత్రికి నన్నిక్కడుండ నివ్వండి. తెల్లారగానే ఆజరవుతాను"

ఇనస్పెక్టర్ కాళ్ళ మీద పడ్డాడు అతను.

అలవాటు ప్రకారం బూటుతో తన్నటా నికి కాలు అంగుళం ఎత్తు లేచింది. చాల నిబ్బరంగా నిగ్రహించుకున్నాడు. వృత్తి ధర్మం లోని అలవాట్లన్నీ ఒక్కొక్కటే ప్రలోభ పూరితంగా ఆలోచనల రూపంలో తోసుకు వస్తున్నాయి. కాళ్లముందు ఒత్తయిన జుట్టు చెదుగ్గా, చేతికి హుంగుగా కన్పిస్తోంది. అనేక గుండెల్లో ఎక్కడో మూల నక్కి మూలుగుతున్న మానవత్వం, నీరసంగా అలవాటు తప్పిన ఉపాసనంలా...... పని చేస్తోంది.

"లాభం లేదు"

రెండడుగులు వెనక్కి వేసి

"తీసుకురండి" బయటికి వెళ్ళిపోయాడు.

అతను బతిమాలుతునేవున్నాడు. వాళ్ళు ఈడ్చుకుపోతూన్నారు. వేన్ దగ్గరి కెళ్ళేక ప్రశ్నలు మొదలెట్టాడు ఇనస్పెక్టర్

"ఏం పని చేస్తావు?"

"డ్రైవర్ని దొరా"

"ఎక్కడ"

"ఊనివర్సిటీ ట్రాన్సుపోర్టులో"

"ఎందుకు చేశావీ పని?"

"తప్పని సరైపోయింది. దొరా'...

"డ్యూటీ దిగి ఇంటికి పోదామనుకుం టున్నప్పుడే ఫోను వచ్చింది. నా పెళ్ళాం సీరంటుకొని కాలిపోయిందని."

"ఎక్కడ?"

"ఇక్కడే, రామానంతపురంలో"

"టాక్సీలు, ఆటోలు దొరుకు తాయిగా"

"మస్తు. కాని పైసలు......"

"ఊ......వేనెక్కు"

"లెవన్ నాట్ ఫోర్......"

"యస్సర్"

"నువ్వు కారు తీసుకురా"

"బాబు! ఈ ఒక్క రేతిరికి......ఒది లెట్టండి దొరా...... నేను చేసింది తప్పే, తప్పుకు శిక్ష ఎయ్యండి దొరా. సిద్దంగా వున్నాను, ఉప్పుడు......ఉప్పుడు నన్నొది లి పెట్టండి" ఎస్సై చేతులు పట్టుకొని బతిమాలేడు. కాళ్ళ మీద పడబోతుంటే ఇద్దరు జవాన్లు రెక్కలు పట్టుకొని లాక్కెళ్ళి వేన్‌లో పడేశారు.

అక్కడ......

డాక్టర్ ఫార్మాలిటీస్ అన్నీ పూర్తిచేసు కుని పేషంటుని చూడ్డానికి లేచాడు. చూసీ చూడగానే......

"షియీజ్ డెడ్" అని డిక్లేర్ చేశాడు.

పోలీస్ వేన్ కదుల్తోంది.

"కొడకా...... నరిసింవా ......అయి పోయిందిర తండ్రో, నీ లచ్చి ఎల్లిపోయింది రో......" అంటూ బయటి కొచ్చింది తల్లి

వేన్ వేగంగా వెళ్ళిపోయింది. *